ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

❖ ఢిల్లీకి గులాం చేస్తరు..

ఇంద్రవెల్లి, నవంబర్ 25 : కాంగ్రెసోళ్లు ఢిల్లీకి గులాం చేస్తరు. ఢిల్లీ లీడర్లు చెప్పిందే వాళ్లు చేస్తరు. చెప్పకుంటే చెయ్యరు. వాళ్లు ప్రజలకు మంచి చెయ్యలేరు. మూడు గంటలు కరెంట్ ఇయ్యమని ఢిల్లీ పెద్దలే రేవంత్ కు చెప్పినట్టు ఉన్నరు. అందుకే ఆయన అంటున్నడు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు అస్సలు తెలివుందా.. ఆ రేవంత్ రెడ్డికి ఎవుసం ఎట్ల చేస్తరో తెలుసా.. ఒక్కసారి ఢిల్లీ దగ్గరికి పోయి మాట్లాడితే తెలుస్తది. ఆయన రైతుల కష్టాన్ని చిన్నచూపు చూస్తున్నడు. అందుకే కాంగ్రెసోళ్లు రాఁవొద్దు. వాళ్లకు మంచి చేసుడు చేతకాదు. వాళ్లాను ముందుగాల ఓటుతోనే ఓడియ్యాలె. ఇప్పుడు గవర్నమెంటోళ్లు 24 గంటల కరెంట్ ఇస్తున్నరు. రైతుకు ఎన్నో చేస్తున్నరు.

- రామారావ్, రైతు, రాంనగర్

❖ 3 గంటల కాంగ్రెస్ వద్దు.. 24 గంటల కేసీఆర్ కావాలి

సొనాల, నవంబర్ 25 : దేవుల్‌నాయక్‌తండాలో పదికరాల పొలం ఉంది. పత్తి, సోయా, కంది, శనగ పంటలు వేస్త. మాది వ్యవసాయ కుటుంబం. పదేండ్ల కిందట కరెంట్ లేక అరిగోస పడ్డం. పీపట్ల కింద కరెంట్ వచ్చేది. తెల్లందాక పోయి మోటరు పెట్టబ్బేది. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడైతే వచ్చిందో గప్పటి నుంచి 24 గంటల కరెంట్ వచ్చింది. కష్టాలు తీరి సుఖంగా వ్యవసాయం చేసుకుంటున్నం. ఇప్పుడు ఈ కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి వచ్చి రైతులకు 3 గంటలు కరెంట్ చాలు అంటున్నాడు. 3 గంటలు మడి తడవదు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బతుకులు మళ్లీ మొదటికొచ్చినట్టే. 15 ఏళ్ల నుంచి 5హెచ్‌పీ మోటార్ వాడుతున్నాం. ఇప్పుడు 10 హెచ్‌పీ మోటార్లు కొనుక్కోవాలని చెబుతుండు. ఎన్ని లక్షల ఖర్చు కావాలే. గా పైసలు ఆయన ఇస్తడా? 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి. ఇంత మంచిగా కరెంట్ ఇస్తుండు కాబట్టే మంచిగా వ్యవసాయం చేసుకుంటున్నం. సీఎం కేసీఆర్ సల్ల గుండే మా రైతులమంతా సల్లగున్నట్టే. **-జాదవ్ కృష్ణ, రైతు, దేవుల్‌నాయక్‌తండా గ్రామం, సొనాల**

❖ ధరణి తీస్తమంటే ఊరుకునేది లేదు..

ఉట్నూర్, నవంబర్ 25: కాంగ్రెసోళ్లు ధరణిని బంగాళాఖాతంలో వేస్తమంటున్నరు. గట్ల వేస్తే ఊరుకునేది లేదు. వాళ్లకు గింతనన్న తెలివి ఉండాలి. ఇన్నాళ్లకు రైతుల భూముల కష్టాలు తీరినయ్. ఇగ ఇప్పుడు కాంగ్రెసోళ్లు కుట్రలు మొదలుపెట్టిర్రు. అయినా వాళ్లు గెలిచేది లేదు.. సచ్చేది లేదు. ఓ ఒర్రుతున్నరు. ఇది జెత్తం..అది జెత్తం అని. 50 ఏండ్లు ఏం జెసిండని వీళ్లకు ఓటియ్యాలె. తెలంగాణ మంచిగుండాలంటే బీఆర్ఎస్సే రావాలె. ధరణి వచ్చినంకనే పల్లెల్లో భూ తగాదాలు తగ్గినయ్. మళ్లీ దళారుల రాజ్యం తెద్దమని ఈ కాంగ్రెసోళ్లు కుట్రలు చేస్తున్నరు. ఇది మంచిది కాదు. రైతులను గోసే పెట్టుకున్నోళ్లు బాగుపడరు. సీఎం కేసీఆర్ అందరినీ మంచిగ చూసుకుంటున్నరు.

- తుర్కుబాయి సాకేర-జీ, ఉట్నూర్

❖ ధరణిని తీసేస్తే పాత రోజులే..

నేరడిగొండ, నవంబర్ 25 : కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల కష్టాలు తెలిసి రెవెన్యూ సేవలు సులభతరం అయ్యేందుకు ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టడం హర్షించద్గగ విషయం. గతంలో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడేవాళ్లు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సాఫీగా భూక్రయ విక్రయాలు జరుగుతున్నాయి. ప్రశాంతంగా ఉన్న రైతులను ఇబ్బందులు పెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు పాత రెవెన్యూ విధానాలను తీసుకొస్తాం అంటున్నారు. అలా జరిగితే రైతులు పాత రోజులు మళ్లీ చవిచూడాల్సి వస్తది. కాంగ్రెస్ రానివ్వం. సీఎం కేసీఆర్ వెన్నంటే రైతులందరం ఉంటాం. **- రాథోడ్ అనంద్‌రావ్, ఆరెపల్లి, నేరడిగొండ**

ధరణి ఎత్తేస్తే విధ్వంసమే..

పాత పద్ధతొస్తే పల్లెల్లో నిత్యం భూ తగాదాలే..

● కాంగ్రెసోళ్లు భూమాత పోర్టల్ సంపాదించుకోవడానికేనా.. ● సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణే బాగుందంటున్న రైతులు

తెలంగాణ వ్యవసాయ రంగంలో విధ్వంసం సృష్టించేందుకు కాంగ్రెస్ కత్తులు నూరుతున్నది. ధరణిని రద్దు చేసి రాక్షస ఆనందం పొందాలని చూస్తున్నది. అది రైతులకు చేసే మంచి వాళ్లకేం ఎరుకైతలేదు. గీప్పుడు మా భూముల్లు ఎట్లాండే ఇబ్బందే లేదు. టైమ్‌కు రైతు బంధు పడుతాంది. టైమ్‌కు విత్తనాలు, ఎరువులు అందుతున్నయ్. పండేన పంటను కొనుగోలు కూడా చేస్తున్నరు. గీవన్నీ కాంగ్రెసోళ్లు ఉన్నప్పుడే యాడున్నయ్. ఇప్పుడు అన్ని అచ్చినయ్. కాంగ్రెసోళ్లు ఉన్నప్పుడు ఇయ్య చేతగానోళ్లు గీప్పుడొచ్చి.. ధరణిని రద్దు చేస్తాం.. భూముల్లో పంచాయితీలు పెడతాం. అధికారులకు లికార్డు లు రాసే అధికారం ఇస్తాం. కౌలుదారుకాలం పెట్టి మళ్ల గోస పెడతాం అని చెప్తున్న కాంగ్రెసోళ్ల మాటలకు భయమైతాంది. మళ్ల పాత రోజులు వత్తయంటే ఊరుకుంటమా.. వచ్చేటోళ్లను తరుకొట్టుం.. ఎరువులు, విత్తనాలు లైన్లు కట్టే రోజులు.. మా భూమిని ఇంకొని పేరు మీద రాసి కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పే రోజులు మాకొద్దు.. అని రైతులు మండిపడుతున్నారు. పూటకోమాట.. రోజుకో ముచ్చట మారుస్తున్న కాంగ్రెస్‌తో ఎన్నటికున్నా దేంజరే అంటున్నరు. ఇప్పుడున్న వ్యవస్థే మంచిగ ఉన్నదని, మా భూములు మాకు ఉన్నయని చెప్తున్నరు. ఇది గిట్లనే ఉండాలంటే మరోసారి బీఆర్ఎస్ సర్కార్ రావాలని ముక్తకంఠంతో నినదిస్తున్నరు. **- ఆదిలాబాద్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)**

3 గంటల కరెంటొద్దు.. 10 హెచ్‌పీ మోటర్లొద్దు..

కర్షకులపై కక్ష గట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

● మళ్లీ గోస పడడానికి సిద్ధంగా లేమని రైతుల మండిపాటు ● హస్తం గుర్తుకు అవకాశమిస్తే షాక్ తగలడం ఖాయమని వెల్లడి

కరెంట్ కోతలు పెడుతమని, కక్ష కట్టిన కాంగ్రెస్‌పై కర్ష కలోకం కన్నెర జేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో కరెంట్ కోతలతో అరిగోసపడ్డమని, చేల వద్ద నీటి పారుకం పెట్టడానికి కరెంటు కోసం ఎదురుచూస్తూ ఏనాడు కంటి నిండా నిద్రపోలేదని, ఇప్పుడు అలి తలచుకుంటనే భయమైతుందంటున్నారు. ఎవుసానికి 24 గంటలు దండగ.. మూడు గంటల కరెంట్‌తో మస్తుగా ఎవుసం చేసుకోవచ్చు అంటున్నారని.. గట్టితో పారినమడే మళ్ల పారుతది, పాలం మొత్తం నీళ్లు అందవంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకునేందుకు మస్తు పైసలైతయని, అది పెడితే నెల రోజుల్లోనే బోర్లు, బావులు అడుగంటి పోతాయంటున్నరు. రైతులను ముంచే ముచ్చట కాంగ్రెస్ పార్టీ బంద్ పెట్టాలంటున్నరు. ఎవుడేం చేయాలే.. వ్యవసాయం ఎట్లా చేయాలే మాకు తెలుసునంటున్నారు. పారపాటున వాళ్లకు ఓటేస్తే మాకు కరెంట్ షాక్ తగలడం ఖాయమని హెచ్చరిస్తున్నరు. మూడు గంటల కరెంటొద్దు.. 10 హెచ్‌పీ మోటార్లు వొద్దు.. కాంగ్రెస్ కటిక చీకట్లు అసలే వొద్దు.. రేవంత్‌రెడ్డి దోపిడీ మా కొద్దు అని తేల్చిచెప్తున్నరు. రైతులకు ఇప్పుడు వస్తున్న 24 గంటల కరెంటే బాగుందని, మరోసారి సీఎంగా కేసీఆర్‌ను చేసుకోవాలని చెప్తున్నరు. **- ఆదిలాబాద్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)**

❖ 18 ఎకరాలు ఎట్లా తడపాలె..

బోథ్, నవంబర్ 25 : మాకు 18 ఎకరాల భూమి ఉంది. నీటి సౌకర్యం కూడా ఉంది. బోరుబావుల్లో మోటర్ల ద్వారా నీరు పెట్టుకుంటూ రెండు పండలు పండించుకుంటున్నం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో పత్తి, శనగ, విత్తనోత్పత్తి జొన్న పంటలకు నీటి తడులు పెట్టుకుంటూ పంటలు పండించుకుంటున్నం. 24 గంటలు ఇచ్చేటోళ్లను ఎందుకు కాదనుకోవాలె. గీ తలకాయ లేని మాటలు మాట్లాడుతున్న కాంగ్రెసోళ్లకు రైతులు బుద్ధి చెప్పుడు ఖాయం. మనం మంచిగుండాలంటే పైన ప్రభుత్వం కూడా మంచిగుండాలె. వీళ్లు ఏదో చేస్తరని నమ్మితే మొదటికే మోసం వస్తది. కాంగ్రెసోళ్లను నమ్మితే ఇగ కరువును కొని తెచ్చుకున్నట్టే అయితది. మేం అయితే కేసీఆరేతో జై కొడుతం. ఆయనుంటనే పంటలు మంచిగ పండుతయ్. **- రాంబత్తుల లక్ష్మణ్, రైతు, ధన్నూర్ (బీ)**

❖ మూడు గంటల కరంట్ ఏ మూలకు సరిపోతది..

బోథ్, నవంబర్ 25: కాంగ్రెస్ ఇస్తమంటున్న మూడు గంటల కరెంట్ ఏమూలకు సరిపోతది. ఈ కాంగ్రెసోళ్ల ముచ్చట్లు వింటుంటే మళ్లీ పాత రోజులు తెస్తమంటున్నరు. అప్పట్లో కరెంట్ ఇయ్యకుండా ఎంత సతాయించిర్రు. చేస్త కాడ్నే కాపలా కాసేటట్లు చేసిర్రు. గిప్పుడు మళ్లీ కరెంటియ్యకుండా ఇబ్బందులు పెడదామని చూస్తున్నరు. గీళ్లను నమ్మితే మన మెడకు మనం ఉరి వేసుకున్నట్లే. మళ్లా సీఎం కేసీఆర్ వస్తనే ఇబ్బంది లేకుంటయితది. లేకుంటే రైతులు మళ్లీ అరిగోస పడుతరు. రేవంత్ రెడ్డి మాటలన్నీ రైతులను అవమానించేటట్లున్నయ్. అయినా కాంగ్రెసోళ్లు ఢిల్లీ లీడర్లకు గులాంలు. వాళ్లు మన తెలంగాణోళ్లకు ఎన్న న్యాయం చేస్తరు. వీళ్ల ముచ్చట తెలిసినదే కదా. **- మునిగెల రమేశ్, రైతు, కన్కుట్ట**

❖ 10 హెచ్‌పీ మోటర్లతో ఎవుసం ఎట్లా చేస్తం..

నేరడిగొండ, నవంబర్ 25 : 10 హెచ్‌పీ మోటర్లతో ఎవుసం ఎట్లా చేస్తం. 3గంటల కరెంట్‌తో ఎవుసం చేయడం చాలా కష్టమే. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు 10 హెచ్‌పీ మోటర్లు పెడితే ఎంత కరెంట్ బిల్లు వస్తది. ఎట్లా కట్టాలే.. కానీ మోటర్ కొనడానికి చాలా పైసలు కావాలే.. గీళ్లు ఎప్పుడైనా ఎవ్వసం చేసిండ్రా..?చేయలేదా..? రైతుల ఉసురు పోసుకోనికే రేవంత్‌రెడ్డి గిట్లు మాట్లాడుతున్నాడు. 24 గంటల కరెంట్ ఇస్తనే వీళ్లకు సమయంలో పంటలకు నీరు పెడ్తరు. అప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ మీద భారం పడదు. సీఎం కేసీఆర్ ఏమి చేసిన ఆలోచించి చేస్తరు. ఆయన ఏమి చేసిన రైతులకు మంచి చేయడానికే. కానీ కాంగ్రెసోళ్లను నమ్మితే నట్టేట మునుగుడే.

- అనిరెడ్డి లక్ష్మారెడ్డి, రైతు, తేజాపూర్, నేరడిగొండ

❖ బావులు కాడనే పండుడయితది..

బోథ్, నవంబర్ 25 : కాంగ్రెసోళ్లు చెప్పిన మూడు గంటల కరెంటంటే బావుల కాడనే పండుడయితది. గిప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరంట్‌తో 15 ఎకరాలు సాగు చేస్తున్న. ఇగ మూడు గంటల కరెంటంటే ఇగ ఎవ్వసం బంద్ చేసుడే అయితది. టెన్ హెచ్‌పీ మోటరు పెట్టినా, ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఆగదు. గప్పుడు దినాం పాటు కరెంట్ కోసం ఎదురుచూడాలె. మళ్లీ పాత రోజులు తెస్తమని వీళ్లే చెప్పకనే చెప్తుతున్నరు. అయినా రైతులకు అంతా మంచి చేస్తున్న కేసీఆర్ సర్కారును కాదని ఎవరనుకుంటరు. రైతుల మంతా ఆయన వెంటే ఉంటం. **- ఏలేటి (మూర) భీంసేన్‌రెడ్డి, రైతు, ధన్నూర్ (బీ)**

❖ వీళ్ల కథ అందరికీ తెలుసు..

బోథ్, నవంబర్ 25 : కాంగ్రెసోళ్ల కథ అందరికీ తెలుసు. వీళ్లొస్తే మళ్లీ పాలాల కాడ్నే రాత్రి పూట కాపలా కాయాలే. నాకున్న నాలుగెకరాల్లో అయిల్ పామ్ పంటను వేసిన. అంతర పంటగా సోయాబీన్, శనగ సాగు చేసుకుంటున్న. ఇగ కాంగ్రెసోళ్లు చెప్పినట్లు మూడు గంటల కరెంటిస్తే తెగ ఇబ్బందయితది. గిప్పుడిప్పుడే రైతులు కడుపు నిండా బువ్వ తింటున్నరు. వీళ్లు వచ్చి మళ్లీ ఆగం చేస్తమని అంటున్నరు. అయినా కాంగ్రెసోళ్లు గెలిచేది లేదు.. సచ్చేది లేదు. కాంగ్రెసోళ్లు ఫ్రీ కరెంట్ ఇయ్యరు. ఉన్న మోటర్లకు మీటర్లు పెడుతరు. వీళ్లను నమ్మం.. మళ్లీ కేసీఆరే సీఎం గావాలె. **- రామెల్ల వసంత్‌రెడ్డి, రైతు, ధన్నూర్ (బీ)**

❖ 10 హెచ్‌పీ మోటర్లంటే బురద కూడా బయటికొస్తది..

బజార్‌హత్నూర్, నవంబర్ 25: కాంగ్రెసోళ్లు వాళ్ల బతుకు దెరువు కోసం మాలాంటి రైతుల బతుకులను ఆగం చేస్తున్నారు. మూడు గంటల కరెంటని 10హెచ్‌పీ మోటర్లని ఇష్ట మొచ్చినట్టు మాట్లాడుతున్నారు. అయినా అంత పెద్ద మోటర్ల అవసరం రైతులకు ఏమీ ఉండదు. అలాంటి మోటర్లు ఐదు నిమిషాల్లో మొత్తం నీళ్లను లాగేస్తయి. బోరులో ఉన్న ఊట, బురద మొత్తం బయటపడతాయి. దీంతో మోటర్లు కూడా కాలిపోతయి. కేవలం అధికారం కోసమే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని మాలాంటి రైతులందరికీ తెలుసు. వాళ్లయన్నీ ఆపద మొక్కుల మాటలే. అయినా ఇప్పుడే తక్కువైంది. 24గంటల కరెంటొస్తుంది. మోటర్లు మంచిగా నడుస్తున్నాయి. పంటలు బాగా పండుతున్నాయి. వాటిని పాలం దగ్గరనే అమ్ముకుంటున్నం. వారం రోజులు కాక ముందే ఆ డబ్బులు బ్యాంకు ఖాతాలో పడతన్నాయి. ఇంత నష్టటి సాలతోల ఉండంగా మళ్లీ కాంగ్రెసోళ్కొచ్చి ఏదో చేస్తారట. వాళ్లున్నప్పుడు పడ్డ కరెంట్ కష్టాలను ఇప్పటిప్పుడే మర్చిపోయుతున్నం. ఇంతలో వాళ్లే వచ్చి వాటిని గుర్తుకు చేస్తున్నారు. కేసీఆర్ సార్ ఉండగా కాంగ్రెసోళ్లతో అక్కరే లేదు. **- తాండ్ర శ్రీనివాస్, రైతు, బజార్‌హత్నూర్**

❖ మళ్లీ కరెంట్ కష్టాలే..

నేరడిగొండ, నవంబర్ 25 : మూడు గంటల కరెంట్‌తో రైతులకు మళ్లీ పాత కరెంట్ కష్టాలు వచ్చినట్లే. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వడంతో రైతులు సంతోషంగా జీవిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో సమయానికి కరెంట్ లేక పంటలు ఎండిపోయి, రైతులు చాలా నష్టపోయారు. గతంలో రాత్రి పూట పొలం కాడే పడుకునేవాళ్లం. కాంగ్రెస్ మళ్లీ వస్తే పాత రోజులు వస్తయి. కాంగ్రెస్ పాలన మాకొద్దు. కేసీఆర్ సారూ ఇస్తున్న 24 గంటల కరెంట్ ముద్దు. కాంగ్రెస్ గ్యారంటీలపై నమ్మకం లేదు. కర్ణాటక రైతులు పడుతున్న బాధలు మాకొద్దు. కరెంట్ కోసం పడిగాపులు కాసే ప్రభుత్వం మాకొద్దు. రేవంత్ రెడ్డికే రైతులపై అవగాహన లేదు. **- తగిరె సురేశ్, రైతు, రాజులతండా**

❖ భూములు ఆగం జెద్దమని చూస్తున్నరు

సొనాల, నవంబర్ 25: కాంగ్రెస్ హయంలో రైతుల భూములకు రక్షణ కరువు. పైసలిస్తే ఇష్టమున్న వారి పేరుమీద భూములు మారేవి దళారులు చెప్పినట్లే వ్యవస్థ మొత్తం నడిచేది. భూములు గురించి గొడవలు మస్తయ్యేటియి. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత ఆ బాధలు పోయినయ్. ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చి భూముల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పెట్టింద్రు, దీంతో చేతిలో ఉన్న ఫోన్‌లోనే ఎక్కడ ఉన్నా మా రికార్డులను మేం చూసుకుంటన్నం. భూమి అమ్మినా, కొన్నా యజమాని వేలిముద్ర పెడితేనే పట్టా మారుతుంది. ఇంత గట్టి వ్యవస్థను పెట్టిన కేసీఆర్‌ను కాదని మరొకరిని గెలిపిస్తమా? కేసీఆర్‌తోనే మా భూములకు రక్షణ. కాంగ్రెస్ మాటలు ఎవ్వలూ నమ్మతలేరు. సీఎం కేసీఆర్‌నే మళ్లీ గెలిపిస్తమంటున్నరు. **- కినాటం నారాయణ, రైతు, సొనాల**

❖ దళారి రాజ్యమే కాంగ్రెస్ ధ్యేయం

ఇంద్రవెల్లి, నవంబర్ 25 : కాంగ్రెసోళ్లంటనే దళారి రాజ్యం. గతంలో వాళ్ల పని కూడా అదే. రైతులకు ఏనాడన్నా మంచి చేసిండా..? బీఆర్ఎస్‌తోనే రైతులకు పూర్తి రక్షణతోపాటు భూములకు భరోసా దొరికింది. ఏప్రభుత్వాలు గతంలో చేయని పనులను సీఎం కేసీఆర్ చేసిండు. ధరణి ద్వారా ఎంతో మార్పు వచ్చింది. భూముల రికార్డులన్నీ పారదర్శకంగా ఉంటున్నయ్. తహసీల్ ఆఫీసుల్లా పనులు కూడా తొందరగయితున్నయ్. ఆన్‌లైన్ లోనే మీసేవల్లో సహాణీలు తీసుకునుడు ఈజీగున్నది. గింత మంచిగ ఉంటే ఎందుకు బంగాళాఖాతంలో కలుపుతమంటున్నరో అర్థమైతలేదు. ఉట్టిగ రైతులను ఆగం పట్టిత్తున్నరు. వీళ్ల ప్లానంతా వేరే ఉంది. భూములను గంజుకుందమనే వీళ్ల ప్లాన్ ఉన్నట్లుంది. అందుకే కాంగ్రెసోళ్లను నమ్మేది లేదు. **- పరశ్‌వాగ్ రాహుల్, రైతు**

❖ కాంగ్రెస్ నే బంగాళాఖాతంలో కలుపుతం

నార్నూర్, నవంబర్ 25 : ధరణి పోర్టల్‌తో భూములు భద్రంగా ఉండడంతో రైతులంతా నిండా నిద్ర పోతున్నం. ధరణి తీస్తే ఫైరవీకార్లు రాజ్యమేలుతరు. పట్వారీల వ్యవస్థలో క్షణాల్లో మహాణీలో పట్టా దారు పేరు దొంగతనంగా మార్చేది. గతంలో రైతులు చెప్పులరిగేలా తిరిగినా పనులు కాకపోయేది. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ పెట్టడంతో దళారులు, లంచాలకు చెక్ పడింది. ధరణిని కాంగ్రెసోళ్లు బంగాళాఖాతంలో వేస్తామంటున్నరు. అసలు ధరణి కాదు. కాంగ్రెసోళ్లనే బంగాళాఖాతంల వేయాలే. ధరణి పోర్టల్ రైతులకు సౌకర్యవంతంగా ఉన్నది. రిజిస్ట్రేషన్ చేయించుకోగానే పాస్‌బుక్ ఇంటికే వస్తున్నది. కాంగ్రెసోళ్లను నమ్మేది లేదు. ఆ పార్టీని రానిచ్చేది లేదు. వాళ్లనే ఓటు ద్వారా బంగాళాఖాతంలో కలుపుదామని ప్రజలంతా అనుకుంటున్నరు. వీళ్లు గెలిచేది లేదు.. సచ్చేది లేదుకని అప్పుడే వంద మాటలు మాట్లాడుతున్నరు. **- కొడప జాకు, ఝురి, రైతు**

❖ ధరణితో రైతుల జీవితాలు కుదుటపడ్డాయి

బజార్‌హత్నూర్, నవంబర్ 25 : ధరణి వచ్చిన తర్వాతనే జీవితాలు కుదుటపడ్డాయి. తమ భూములకు డోకా ఏమి లేదని గుండెపై చేయి వేసుకొని హాయిగా నిద్రపోగలుగుతున్నాం. సీఎం కేసీఆర్ రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కష్టాలను తీర్చేందుకు ధరణి పోర్టల్‌కు రూపకల్పన చేశారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు ఒకే చోట పొందుపరిచి, భూముల నిర్వహణ అధికారుల చేతుల్లో నుంచి తీసివేయడంతో రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే కష్టాలుపోయాయి. రైతులు వచ్చి వేలి ముద్ర వేస్తేగాని భూమి పట్టా మార్చడి జరగని పరిస్థితి తీసుకువచ్చిన కేసీఆర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ధరణి పోర్టల్ ద్వారా రైతుబంధు, రైతు బీమా, పంటకొనుగోళ్లు వంటి ప్రయోజనలు కలిసొస్తాయి, కానీ కాంగ్రెస్ హయాంలో అన్ని స్కాంలే మిగిలాయి. అలాంటి కాంగ్రెస్ పాలన మాకొద్దు. మా కేసీఆర్ పాలనే మాకు ముద్దు.

- దుబ్బుల చంద్రశేఖర్, రైతు, బజార్‌హత్నూర్